ఉపాధికి ఉడుంపట్టు

- గీతకార్మికుల రక్షణకు సర్కారు భరోసా
- చెట్లు ఎక్కేందుకు ప్రత్యేక పరికరాల పంపిణీ
- కాటమయ్య కవచాల పేరిట కిట్ల అందజేత
- భూపాలపల్లి జిల్లాకు 200 మందికి మంజూరు



కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 7: కల్లు గీత కార్మికుల ప్రాణరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. కార్మికులు చెట్లు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు పట్టు జారకుండా ప్రత్యేక పరికరాలను అందజేస్తోంది. కాటమయ్య రక్షణ కవచం పేరిట ఆరు రకాల పరికరాల కిట్లను పంపిణీ చేస్తోంది. బీసీ సంక్షేమ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో వీటిని అందజేస్తోంది. జిల్లాలో మొత్తం 200 కిట్లు మంజూరయ్యాయి. భూపాలపల్లి నియోజకవర్గానికి 100, మంథని నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు 100 కిట్లు అందిస్తుండగా గీత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

ఒక్కో కిట్టులో ఆరు పరికరాలు

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల రక్షణ కోసం వారి కుల దైవమైన కాటమయ్య పేరుతో రక్షణ కవచాలు అందుబాటులోకి తెచ్చింది. ఈ కిట్టులో తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్‌బ్యాగ్, లెగ్‌లూప్, నడుము చుట్టూ బిగించే సేఫ్టీ రోప్ ఈ కిట్టులో ఉంటాయి. ప్రస్తుతం గీత కార్మికులు ఉపయోగిస్తున్న మోకుకే ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసుకొని సులువుగా చెట్లు ఎక్కే విధంగా ఈ కిట్టును రూపకల్పన చేశారు. అన్ని వయసుల గీత కార్మికులు దీన్ని ఈజీగా వినియోగించుకోవచ్చు.

ఇప్పటికే 70 మందికి పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ఈ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తొలి విడతలో భూపాలపల్లి నియోజకవర్గానికి 100 కిట్లు మంజూరయ్యాయి. 70 మందికి సెప్టెంబరు 28న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ పంపిణీ చేశారు. ఇంకా 30 మందికి ఇవ్వాల్సి ఉంది. మంథని నియోజకవర్గంలోని కాటారం, మహదేవపూర్, మల్హర్, మహాముత్తారం, పలిమెల మండలాలకు కూడా 100 కిట్లు మంజూరయ్యాయి. వాటి వినియోగంపై ఇప్పటికే గీతకార్మికులకు అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు ఇంకా ఎవరికీ అందించలేదు. త్వరలోనే పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కిట్లను ఎలా వినియోగించాలనే విషయమై ఇప్పటికే బీసీ సంక్షేమశాఖ, ఎక్సైజ్‌శాఖ అధికారులు సంయుక్తంగా తాటి వనాల వద్ద గీత కార్మికులకు అవగాహన కల్పించారు.



కాటమయ్య కవచం కింద ఇచ్చిన పరికరాలు



గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్టును అందిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ (ఫైల్)



ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..
- కోల సత్యంగౌడ్, గీత కార్మికుడు (చెల్పూరు)

గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. చెట్టు ఎక్కే సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే ఎలా అనే భయం ఉండేది. ప్రమాదవశాత్తు పట్టు జారినా కాటమయ్య రక్షణ కవచం ద్వారా ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెప్పారు. ఆ కిట్టు ప్రతి గీత కార్మికుడికీ అందించేలా ప్రభుత్వం కృషి చేయాలి.



ప్రమాదాలకు ఆస్కారం ఉండదు
- వేముల శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్

కాటమయ్య రక్షణ కవచాలతో తాటి వనాలను ఎక్కే గీత కార్మికులు ప్రమాదాలకు గురయ్యే ఆస్కారం ఉండదు. ప్రభుత్వం ఇస్తున్న ఈ కిట్టు మూలంగా కార్మికులకు ఎంతో ప్రయోజనం కలగుతుంది. తొలి విడతలో వచ్చిన కిట్లను పంపిణీ చేసి, వాటిని ఎలా వినియోగించాలో కల్పించాం. మరిన్ని కిట్లు వచ్చే అవకాశాలున్నాయి.

సింగరేణి ఉద్యోగులకు లాభాల బోనస్

- ఖాతాల్లో జమ చేసిన యాజమాన్యం
- భూపాలపల్లి ఏరియాలో 5,053 మందికి లబ్ధి
- రూ. 97 కోట్లు చెల్లించిన సంస్థ



కాకతీయఖని, అక్టోబరు 7: సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు లాభాల బోనస్ సొమ్మును సోమవారం చెల్లించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో రూ.2388.5 కోట్ల నుంచి 33 శాతం కేటాయించింది. సింగరేణి వ్యాప్తంగా సుమారు 42 వేల మంది ఉద్యోగులకు రూ.788.20 కోట్లు యాజమాన్యం చెల్లిస్తోంది. ఇలా భూపాలపల్లి ఏరియాలో 5,053 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏరియాలో 5,380 మంది ఉద్యోగులు పని చేయగా ఆ సంవత్సరం గడించిన లాభాల్లో వంద మస్టర్లు పూర్తి చేసిన 5,053 మందికి లాభాల వాటాను యాజమాన్యం రూ.97,28,77,527 కేటాయించింది. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు, వంద మస్టర్లు పూర్తి చేసుకోని వారు ఇంకా 327 మంది ఉన్నారని, ఈ బోనస్‌కు వారు అర్హులు కాదని ఏరియా అధికారులు తెలిపారు.

రూ. 2లక్షలకు పైగా అందుకున్న 2,411 మంది

సింగరేణి యాజమాన్యం చెల్లించిన లాభాల వాటాలో రూ. 2లక్షలకు పైగా బోనస్ తీసుకున్నవారు భూపాలపల్లి ఏరియాలో 2,411 మంది ఉద్యోగులు ఉన్నట్లు ఏరియా అధికారులు గుర్తించారు. రూ. 2లక్షల లోపు తీసుకున్న వారు 2,642 మంది ఉన్నారని వివరించారు.

2,900 మంది కాంట్రాక్ట్ కార్మికులకు కూడా..

సింగరేణి భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న 2,900 మంది కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల బోనస్ చెల్లించినట్లు అధికారులు తెలిపారు. వీరికి రూ. 1.45 కోట్లు అందాయని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజావాణిలో ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 7: ప్రజా సమస్యలపై జిల్లా యంత్రాంగం సత్వరమే స్పందిస్తోందని, ప్రధానక్రమంలో పరిష్కారాలను చేపడుతోందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 44 వినతులు రాగా వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులను ప్రధాన క్రమంలో సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, ప్రజలు ఎక్కడి సమస్యలపై అక్కడే ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లోనే వినతులు అందజేయాలని సూచించారు. వినతుల ద్వారా దృష్టికి వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించామన్నారు. దరఖాస్తుల పరిష్కార వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రజావాణిలో ఇప్పటి వరకు ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులను హైదారాబాద్ తరలించాలి

డీఎస్సీలో ఎంపికైన ఉద్యోగార్థులకు ఈనెల 9న సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందించనున్నారని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపార. జిల్లా నుంచి ఎంపికైన వారిని హైదారాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఆయన సోమవారం అధికారులతో సమావేశమయ్యారు. డీఎస్సీకి జిల్లా నుంచి 220 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, వారిని హైదారాబాద్ తరలించేందుకు ఐదు బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి బస్సుకూ లైజన్ అధికారులుగా ఎంఈవో, పోలీస్ కానిస్టేబుళ్లను పంపాలని సూచించారు. అభ్యర్థులకు అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, ఆర్డీవో మంగిలాల్, కలెక్టరేట్ ఏవో అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి

రుణమాఫీపై రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు జిల్లా వ్యవసాయశాఖ, భూపాలపల్లి, మహదేవపూర్ కార్యాలయాల్లో హైల్ప్ డెస్క్‌లు ఏర్పాటుచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో రైతుల ను నుంచి రుణమాఫీ సంబంధిత సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని గ్రహించిన కలెక్టర్ వెంటనే హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. రుణమాఫీపై సలహాలు, సూచనలకు కలెక్టరేట్‌లో 7288894787, 7288894710, భూపాలపల్లి 7288894771, మహదేవపూర్ 7288894760 నెంబర్‌లకు రైతులు కాల్‌చేయాలన్నారు. పనివేళల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు నేరుగా కార్యాలయాలకు వచ్చి గానీ, ఫోన్ ద్వారా గానీ రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని అన్నారు.

బతుకమ్మ చీరలు ఇచ్చినట్టే ఇచ్చి..

పంపిణీని నిలిపివేసిన అధికారులు

ములుగు, అక్టోబరు 7: బతుకమ్మ చీరల పంపిణీ మొదలైనట్టే మొదలై అర్థాంతరంగా వాయిదా పడింది. జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. సుమారు 72 వేలమంది సభ్యులు ఉండగా 62 వేలకుపైగా చీరలు రెండురోజుల క్రితమే జిల్లాకేంద్రానికి వచ్చాయి. ఆయా గ్రామపంచాయతీలకు పంపించిన అధికారులు పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో సోమవారం పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో పంపిణీని నిలిపివేయాలంటూ ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందడంతో నిలిపివేశారు. అర్థాంతరంగా చీరల పంపిణీని నిలిపివేయడానికి కారణాలను డీఆర్‌డీఏ అధికారులు తెలుపడంలేదు.

గొత్తికోయగూడెంపై ఫారెస్టు అధికారుల దాడులు

- 113 గుడిసెల తొలగింపు
- నిత్యావసర సరుకులు, ఇంటి సామగ్రి ధ్వంసం
- ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఘటన

ఏటూరునాగారం, అక్టోబరు 7: గొత్తికోయలు వేసుకున్న గుడిసెలను ఫారెస్టు అధికారులు తొలగించిన సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి పంచాయతీ పరిధి కొమరంభీం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. అటవీ శాఖ రొయ్యూరు 141, 142 బీట్ల పరిధిలోని భూముల్లో గొత్తికోయలు కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. వీరికి ఫారెస్టు అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేశారు. అయినా గొత్తికోయలు గుడిసెలను తొలగించలేదు. దీంతో ఫారెస్టు అధికారులు సోమవారం దాడులు నిర్వహించి 113 మంది గుడిసెలను తొలగించారు. ఏటూరునాగారం రేంజర్ అబ్దుర్రహ్మాన్, బీట్ ఆఫీసర్ రాజేశ్వరి, రేంజ్ అధికారి బాలరాజుతోపాటు ఏటూరునాగారం, వెంకటాపురం (నూగూరు), తాడ్వాయి బీట్ పరిధిలోని సుమారు 60 మంది అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. భారీ యంత్రాలను ఉపయోగించి గుడిసెల ను తొల గించారు. అక్కడే ఉన్న తుడుందెబ్బ జెండా గద్దెను కూడా ధ్వంసం చేశారు. గుడిసెల తొలగింపు సమయంలో గొత్తికోయలు ఎదురుదాడికి దిగకుండా గూడెంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

పలుమార్లు కౌన్సెలింగ్ ఇస్తున్నా, నోటీసులు జారీ చేస్తున్నా అటవీ శాఖ భూముల్లో గొత్తికోయలు గుడిసెలు తొలగించడం లేదని, దీంతో చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ఫారెస్టు అధికారులు తెలిపారు.



గుడిసెలను ధ్వంసం చేయడంతో నిరాశ్రయులైన గిరిజనులు



గొత్తికోయల గుడిసెలను యంత్రాల ద్వారా కూల్చుతున్న ఫారెస్టు అధికారులు

సామగ్రిని ధ్వంసం చేశారు..

ఎన్నో ఏళ్లగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నామని, అటవీ శాఖ అధికారులు నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించి నిలువనీడలేకుండా చేశారని గొత్తికోయలు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ యంత్రాలతో దాడులు చేసి గుడిసెలను తొలగించడమే కాకుండా నిత్యావసర సరుకులు, వంట సామగ్రిని ధ్వంసం చేశారని కంటతడి పెట్టారు. ప్రభుత్వం స్పందించి తమపై దాడులకు పాల్పడుతున్న అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని, తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

'మేడిగడ్డ' ముంపుపై మళ్లీ నిరసన

- రీసర్వే చేయాలని మహారాష్ట్ర రైతుల డిమాండ్
- సిరొంచా తహసీల్దార్ కార్యాలయం వద్ద దీక్షలు

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 7: మహారాష్ట్ర రైతులు మళ్లీ నిరసనకు దిగారు. మేడిగడ్డ బ్యారేజీకి మహారాష్ట్ర వైపు ముంపునకు గురయ్యే భూములను రీసర్వే చేసి, పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లా సిరొంచాలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రిలే దీక్షలు ప్రారంభించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుల తడకగా ముంపు సర్వే నిర్వహించిందని విమర్శించారు. ముంపునకు గురయ్యే భూములు ఎక్కువగా ఉంటే తక్కువగా చూపిస్తూ పరిహారం చెల్లించాలని యత్నించిందని ఆరోపించారు. తొలుత నిర్వహించిన సర్వే ప్రకారం మిగిలిన 138 హెక్టార్లకు నష్ట పరిహారం చెల్లించడంతో పాటు ముంపునకు గురయ్యే మరో 400ఎకరాల భూములను రీసర్వే చేయాలని సంవత్సరం క్రితం తాము రిలే దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. అప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం తమ నిరసనను పట్టించుకోకపోవడంతో మహారాష్ట్ర ప్రభుత్వమే 138హెక్టార్లకు పరిహారం చెల్లించిందన్నారు. మిగతా ముంపు భూముల రీసర్వే చేయించేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని హామీ ఇచ్చిందని, అది నేటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యారేజీలో 100 ఎఫ్ఆర్ఎల్‌కు నీటిని నిల్వ చేస్తే మహారాష్ట్ర వైపు అదనంగా మరో 400 ఎకరాల వరకు పంట భూములు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా బ్యారేజీ వల్ల ముంపునకు గురయ్యే భూముల రీసర్వే చేయించి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. గతంలో నిర్వహించిన సర్వేలో తప్పులు దొర్లడానికి తెలంగాణ, మహారాష్ట్ర అధికారుల హస్తం ఉందని, వారిపై చర్యల తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇరు ప్రభుత్వాల తీరుపై విచారణ చేయాలని కోరారు. ముంపు సర్వేతో పాటు నష్టపరిహారంపై స్పష్టత ఇచ్చే వరకు తమ దీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈదీక్షల్లో రైతులు రామ్ రంగువార్, తిరుపతి ముదం, మాంతయ్య అట్ల, సంతోష్ రిక్కుల, విశ్వనాదుల రిక్కుల తదితరులు పాల్గొన్నారు.



సిరొంచాలో నిరసన దీక్షలో మహారాష్ట్ర రైతులు

విషజ్వరంతో ఇద్దరి మృతి

ములుగు జిల్లాలో రెండు ఘటనలు

ములుగు/మేడారం, అక్టోబరు 7: విషజ్వరంతో ములుగు జిల్లాలో సోమవారం ఇద్దరు మృతి చెందారు. ములుగు మండలానికి చెందిన చిన్నారి జాటోతు వర్షిత(8), తాడ్వాయి మండలానికి చెందిన కుర్రి రత్నకుమారి(45) కన్నుమూశారు. ములుగు మండలం పత్తిపల్లికి చెందిన కవిత, జయపాల్ దంపతులకు హర్షవర్ధన్, వర్షిత సంతానం. ములుగులోని ఓప్రైవేట్ పాఠశాలలో వర్షిత ఒకటోతరగతి చదువుతోంది. గతనెలలో జ్వరం రావడంతో స్థానికంగా వైద్యం చేయించారు. అయినా తగ్గకపోవడంతో సెప్టెంబరు 25న హనుమకొండలోని ఓప్రైవేట్ పిల్లల వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం చిన్నారి మృతిచెందింది.



వర్షిత (ఫైల్)



రత్నకుమారి (ఫైల్)

తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధి అమరావతికాలనీకి చెందిన కుర్రి రత్నకుమారి డెంగీతో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. ఆమె కుమారుడు భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం... రత్నకుమారి ఐదు రోజులుగా డెంగీ జ్వరంతో బాధపడుతోంది. దీంతో ఆమెకు నార్లాపూర్‌లోని

మిగతా 8వ పేజీలో...

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40,3.30,4.10,7.05,7.25,7.45,10.40,11.00,11.20 4DX: 9.50,7.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45,7.10,7.25,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10,4.55,7.10,7.35,10.45,11.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00,7.25,11.00 4DX: 9.40,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00
Cinepolis సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15,4.50,7.35,7.55,11.00,11.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.45,12.30,3.45,7.10,7.25,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
సైబర్ మాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.00,10.10,10.15,12.30,1.35,4.10,4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సస్పెన్స్ 70 - ఖైరతాబాద్ 3.00pm
సాయిరాజ - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 4.20pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.40,6.10
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్‌2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్య క.మం. - మహబూబాబాద్
SVC దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్కుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ టాకీస్ - నందిపేట
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
SVC వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వసయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
సవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జైన్నూరం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
SVC తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివే 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ
విజయ్ ఎ/సి - మస్కి
మారుతి ఎ/సి - కుస్టగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగసూర్

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే)
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
తారకరామ ఎ/సి - కాచిగూడ
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధా - శాలిబండ
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబర్ మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
సంపూర్ణ 70 - వనస్థలిపురం
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
శ్రీసాయిపూజా 70 - సూరారం
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GLOBAL CINEMAS RELEASE

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్‌2 నోము - మల్లాపూర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధా - శాలిబండ
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబర్ మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
వినోద 70 ఎంఎం - ఖమ్మం
SVC ప్రతిమ - కరీంనగర్
రాజా డీలక్స్ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వేణుమాల్ - నిజామాబాద్
తిరుమల - సూర్యాపేట
శ్రీదేవి 70 - హన్మకొండ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
విట్రో సినీప్లెక్స్ - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
PVR సినిమాస్ - ఆర్మూరు
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధా - శాలిబండ
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబర్ మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
కృష్ణ క.మం - జనగాం
సాయిరాం - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
దుర్గ 70 - జగిత్యాల
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
శ్రీరామ్ శ్రీనివాస - సుల్తానాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
బృందావన్ 70 - ఆర్మూర్
ప్రియా 70 - కామారెడ్డి
తిరుమల - మహబూబ్‌నగర్
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
పరమేశ్వరి - షాద్‌నగర్
హరిహర - జమ్మికుంట
వెంకటరమణ - జడ్చర్ల
భువనేశ్వరి 70 - ఐజా
సీతారామ 70 - ఇల్లందు
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
తిరుమల - సూర్యాపేట
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి

BGM STUDIO దసరా నవరాత్రుల శుభాకాంక్షలతో




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ 9.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

PVR ఎస్‌2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
సివిఎస్ 70 - నల్గొండ
GHR కాంప్లెక్స్ - కోదాడ
PVR సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
సాయికృష్ణ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట్
దుర్గ క.మం - జగిత్యాల
సాయికృష్ణ - మెట్‌పల్లి
ముకుంద్ - మహబూబాబాద్
మహేశ్వరి కాంప్లెక్స్ - నారాయణపేట్
నేషనల్ థియేటర్ - కల్వకుర్తి
శ్రీదేవి 70 - కొత్తకోట
శ్రీరమణ 35 - నాగర్‌కర్నూల్
భువనేశ్వరి 70 - ఐజా
పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి

BGM STUDIO RELEASE


వంద కొట్టు.. పొట్టేలు పట్టు



దసరా అంటనే మాంసం, మద్యం ప్రియులకు ఎంతో ప్రియమైన పండుగ. ఇలాంటి సమయంలో విజయదశమి కానుక లంటూ నెక్కొండ మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో పంచుతున్న కరపత్రాలు చర్చనీయాంశమయ్యాయి. రూ.100తో ఇచ్చి కూపన్ తీసుకుని లక్కీడ్రాలో గొర్రెపోతు గెలుచుకోవచ్చని, కానీ 250 కూపన్లు మాత్రమే ఉన్నాయని కొందరు వ్యక్తులు ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడిది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొదటి బహుమతి పొట్టేలు కాగా మద్యం, శీతల పానీయాలు, వంట నూనె ప్యాకెట్లు, గోధుమపిండి తదితర పలురకాల వస్తువులు మొత్తం 20 బహుమతులున్నట్టు కరపత్రాల్లో పేర్కొన్నారు. పండుగ ముందు రోజు ఈ నెల 11 న లక్కీడ్రా తీయనున్నట్టు ప్రకటించడంతో అప్పల్‌రావుపేట పరిసర గ్రామాల ప్రజలు కూపన్ల కోసం ఎగబడుతున్నారు.

- నెక్కొండ

ఆరునెలలవుతున్నా.. అందలే..



- బెనిఫిట్స్ కోసం రిటైర్డ్ ఉద్యోగుల ఎదురుచూపు
- ఉమ్మడి జిల్లాలో గత ఆరు నెలల్లో 437 మంది పదవీ విరమణ
- పెన్షన్ మంజూరుతోనే సరిపెడుతున్న సర్కారు
- రూ.30లక్షల నుంచి రూ.70లక్షల వరకు రావలసి ఉన్న బెనిఫిట్స్
- అధికారులు ఫైళ్లు పంపుతున్నా క్లియర్ చేయని ఫైనాన్స్ డిపార్టుమెంట్
- ఆర్థిక ఇబ్బందులతో రిటైర్డ్ ఉద్యోగులు సతమతం

హనుమకొండ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : పదవీ విరమణ పొందిన ఉద్యోగి దంపతులను ఘనంగా సత్కరించి.. వారికి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్లలో కొన్నింటిని అదే రోజు చెల్లించి దర్జాగా సాగనంపుతారు. ఇది నిన్నటి మాట. ఇప్పుడా పరిస్థితి లేదు. ఆయా ప్రభుత్వ శాఖల్లో రిటైర్ అయిన ఉద్యోగుల దంపతులకు సన్మానాలు చేసి.. ఉత్తి చేతులతో సాగనంపుతున్నారు. అలా ఉమ్మడి జిల్లాలో సుమారు 437మంది రిటైర్డ్ ఉద్యోగులు తాము పదవీవిరమణ చేసి ఆరు నెలలవుతున్నా ప్రయోజనాల నుంచి ఒక్క పైసా కూడా అందక ట్రెజరీ, ఫైనాన్స్ డిపార్టుమెంట్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఈ ఏడాది మార్చి ఆగస్టు మధ్య కాలంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల దయనీయ పరిస్థితి ఇది. వారికి ఇప్పటి వరకు బెనిఫిట్స్ ఏవీ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రిటైర్మెంట్ కాగానే ఆ వచ్చిన డబ్బుతో తమ కుటుంబ అవసరాలను తీర్చుకోవాలని, పోగా మిగిలిన మొత్తంతో శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలనుకునే వారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారికి పెన్షన్ మంజూరు చేసి చేతులు దులుపుకొంటోంది. రిటైర్ అయిన ఉద్యోగికి గ్రాట్యుటీ, వేతనం నుంచి నెల నెలా దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) డబ్బు చెల్లించడం లేదు. అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్ (జీఎల్ఐ), కమ్యుటేషన్, సరెండర్ లీవులు తదితర రూపేణా ఇవ్వాల్సింది కూడా ఇప్పటి వరకు చెల్లించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 4 డీఏల మొత్తం ఉద్యోగులకు బకాయి ఉంది. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు ఎలాగూ ఇవ్వడం లేదు. కనీసం పదవీ విరమణ పొందిన వారికైనా సకాలంలో చెల్లిస్తే అయినా కొంత మేరకైనా వారికి ఉపశమనంగా ఉండేది. అదీ లేదు. కొత్త ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందు వల్ల రిటైర్ అయిన ఉద్యోగులకు సకాలంలో బెనిఫిట్స్ చెల్లించలేకపోతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. కాకపోతే అన్నీ ఒక సారి కాకపోయినా విడతల వారీగా అయినా చెల్లించాలి కదా రిటైర్ అయిన ఉద్యోగులు వాపోతున్నారు.

437 మంది రిటైర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్మెంట్ వయసును మూడేళ్ల క్రితం 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. ఆ గడువు ఈ ఏడాది మార్చితో ముగిసింది. అప్పటి నుంచి ప్రతీ నెల ఉమ్మడి వరంగల్ జిల్లాలో గరిష్ఠంగా 60 నుంచి 70 మంది వరకు రిటైర్ అవుతూవస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు, పంచాయతీరాజ్ ఉద్యోగులున్నారు. సాధారణంగా రిటైర్ అయిన ఉద్యోగులు పనిచేసిన కాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు ఇతర ప్రయోజనాలు అన్నింటిని కలిపి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేస్తుంది. ఉద్యోగి రిటైర్‌మెంట్ గడువు సమీపిస్తున్న సమయంలో వారికి సంబంధించిన అన్ని వివరాలను సేకరించి వాటి ఆధారంగా రిటైర్‌మెంట్ తర్వాత వారం పది రోజులు, గరిష్ఠంగా నెల రోజుల వ్యవధిలో అన్ని ప్రయోజనాలను అందచేస్తూ వచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగులకు ఏడు నెలలు గడిచినా బెనిఫిట్స్ మంజూరు చేయడం లేదు. దీంతో వారు, వారి కుటుంబాల అవస్థలు పడుతున్నారు. రిటైర్ అయ్యాక వచ్చే మొత్తాన్ని లెక్కలేసుకొని పిల్లల వివాహాలు, ఇంటి నిర్మాణం, తదితర అవసరాల కోసం ప్రణాళికలు రూపొందిచుకున్న వారు సొమ్ము చేతికి అందుతుందన్న భరోసాతో అప్పులు చేసి కార్యాలను గట్టెక్కించుకున్నవారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

ఉమ్మడి జిల్లాలో గత ఆరునెలల్లో పదవీవిరమణ పొందినవారి సంఖ్య
హనుమకొండ : 110
వరంగల్ : 90
జనగామ : 75
మహబూబాబాద్ : 80
ములుగు : 40
జయశంకర్ భూపాలపల్లి : 42
మొత్తం : 437

సంబంధిత శాఖలకు ఫైళ్లు వెళ్తున్నా..

పదవీ విరమణ చేసిన ఉద్యోగికి సంబంధించిన అన్ని రకాల బెనిఫిట్స్‌పై ఆయా శాఖలు ఫైళ్లు తయారు చేసి ఆర్థిక శాఖకు పంపుతాయి. అక్కడ ఒకే చేస్తే ట్రెజరీ నుంచి సంబంధిత రిటైర్డ్ ఉద్యోగి బ్యాంకు అకౌంట్‌లో సొమ్ము జమ అవుతుంది. ఆయా శాఖలు రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఫైళ్లు సకాలంలో పంపిస్తున్నా వాటిని ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియర్ చేయడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. దీంతో రిటైర్డ్ ఉద్యోగులు ట్రెజరీలు, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ చుట్టూ కాళ్లరిగేలా తిరుతున్నారు. ఫైనాన్స్ నుంచి అప్రూవల్ ఇస్తే ఖాతాల్లో డబ్బులు వేస్తామని ట్రెజరీ వాళ్లు, సర్కార్ ఫండ్స్ ఇస్తే అప్రూవ్ ఇస్తామని ఫైనాన్స్ వాళ్లు చెప్పి తిప్పి పంపుతున్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్ ఒక్కటే మంజూరు చేయమని మాత్రమే ఆదేశాలు వచ్చాయనీ, మిగతా బెనిఫిట్స్ విషయంలో తమకు ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని ట్రెజరీ అధికారులు చెబుతున్నారు.

వడ్డీ నష్టం.. అదే భారం..

విరమణ చెందిన ఉద్యోగికి గ్రాచ్యుటీ, వేతనం నుంచి ప్రతి నెలా ప్రభుత్వం వద్ద పొదుపు చేసుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రూప్ ఇన్సూరెన్స్, కమ్యూటేషన్, సరెండర్ లీవులు తదితర రూపేణా ఇవ్వాల్సి ప్రయోజనాల సొమ్ము ఏక మొత్తంలో విరమణ చెందిన ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ఎంత చిన్న ప్రభుత్వ ఉద్యోగికి అయినా కనీసం రూ.35 లక్షల నుంచి రూ.70లక్షల వరకు పెన్షన్ బెనిఫిట్స్ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తుంది. వీటిని చెల్లించడంలో ఆలస్యమైనా వడ్డీ ఏమైనా ఇస్తుందా అంటే అలాంటిదేమి లేదు. విరమణ పొందిన ఉద్యోగి ఆరు నెలల కాలానికి తన బెనిఫిట్స్‌కు సంబంధించి ఒక రకంగా బ్యాంకు వడ్డీ చొప్పున లెక్క గట్టినా రూ.3లక్షల నుంచి రూ.5లక్షల వరకు నష్టపోయినట్టే. ఈ ఏడు నెలల కాలంలో విరమణ చెందిన అధికారులు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ రకాల చెల్లింపులు, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక కొందరు బయట తెచ్చిన అప్పులకు వడ్డీ భారం పెరుగుతోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిటైర్ అయిన ఉద్యోగులతో పాటు సర్వీసు పూర్తవబోతున్న ఏ ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు కలిసినా ఇదే చర్చ జరుగుతోంది. చేసిన అప్పులు ఓ వైపు.. వాటికి పెరిగిపోతున్న వడ్డీలు మరో వైపు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ప్రభుత్వం వ్యవహార శైలి చూస్తే ఇబ్బందికరంగా ఉందని, ఇలాంటి పరిస్థితి కొనసాగితే వృద్ధాప్యంలో ఎలా బతకాలి? అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రయోజనాల కోసం అందని పలువురు పెన్షనర్లు సంఘాల నేతలను ఆశ్రయిస్తున్నారు. ప్రయోజనాలు త్వరగా వచ్చేలా చూడాలని కోరుతున్నారు. ఈ పరిణామాలతో పదవీ విరమణ పొందడానికి సిద్ధంగా ఉన్న ఉద్యోగుల్లోనూ ఆందోళన నెలకొంటున్నది.

ఫీజులు చెల్లించకపోతే ప్రైవేట్ కళాశాలలను బంద్ చేస్తాం

రిజిస్ట్రార్, కలెక్టర్‌కు ప్రైవేట్ యాజమాన్యాల నోటీసులు



రిజిస్ట్రార్‌కు నోటీస్ ఇస్తున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల బాధ్యులు

కేయూ క్యాంపస్, అక్టోబరు 7 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ పాటిస్తూ పోరు బాటకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు సోమవారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని వర్సిటీ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్యకు, సత్య శారదలకు వేర్వేరుగా అందచేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల నేతలు మాట్లాడుతూ.. గత 3ఏళ్ల నుంచి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీ యింబర్స్‌మెంట్ ఉపకార వేతాలను విడుదల చేయకపోవడంతో కళాశాల అధ్యా పకుల వేతనాలు, కళాశాల నిర్వహణ, అద్దెల చెల్లింపులకు ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయంలో గతంలో సీఎం రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళినట్లు వివరించారు. అయినా ప్రైవేట్ కళాశాల పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ఉపకార వేతనాల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ధ్వజమెత్తారు. తమ ఫీజులు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలను దసరా పర్వదినం తర్వాత మూకుమ్మడిగా మూసి వేసి నిరసన చేపట్టనున్నట్లు టీపీడీఎంఏ (తెలంగాణ ప్రైవేటు డిగ్రీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) సంఘం నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పీఎంఏ (ప్రైవేట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) బాధ్యులు వేణుమాధవ్, గోలి వెంకట్, టీపీడీఎంఏ సభ్యులు జే.శ్రీధర్‌రావు, రవీందర్, విద్యాసాగర్, కృష్ణమోహన్, సదానందంతో పాటు అన్ని కళాశాల యాజమాన్యాల బాధ్యులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ప్రారంభం

పోటీలను ప్రారంభించిన స్పోర్ట్స్ ఓఎస్‌డీ రవీందర్ రెడ్డి

కొత్తక్రీడా పాలసీ తెచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడి



స్పోర్ట్స్ ఓఎస్‌డీ రవీందర్ రెడ్డి సన్మానిస్తున్న అథ్లెటిక్స్ అసొసియేషన్ సభ్యులు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 7 : హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ సింథటిక్ ట్రాక్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. సీఎం పేషీ స్పోర్ట్స్ ఓఎస్‌డీ రవీందర్‌రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. తొలుత క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీ తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ ఉన్న గ్రామీణస్థాయి యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలన్నది సీఎం సంకల్పమని స్పష్టం చేశారు. లక్ష్యానికి అనుగుణంగా అత్యుత్తమ విధానాలను క్రీడాపాలసీలో పొందుపరిచేలా చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు ఇప్పటికే నిర్వహించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అనుసరించాల్సిన విధానాన్ని స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సలహాలు, సూచనలు చేయడం జరిగిందన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.సారంగపాణి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. అండర్-14, 16, 18, 20 బాలబాలికల వివిధ విభాగాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇక్కడ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అథ్లెట్‌లను ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గత నెల సెప్టెంబర్‌లో చెన్నయ్‌లో నిర్వహించిన సౌత్ ఏషియన్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించిన బి. వినోద్‌కుమార్‌ను, 3వేల పరుగు పందెంలో ప్రతిభ కనబర్చి రజత పతకం సాధించిన మరో క్రీడాకారుడు మోహిత్‌చౌదరిని అథ్లెటిక్స్ అసోసియేషన్ పక్షాన ఒక్కో క్రీడాకారుడికి రూ. 15వేల చొప్పున అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డీవైఎస్‌వో జి. అశోక్‌కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, సభ్యులు పగడాల వెంకటేశ్వర్లు, మురళీధర్, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, టెక్నికల్ అఫీషియల్స్, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



100మీటర్ల పరుగు పందెంలో పోటీ పడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా తొలిరోజు పోటీలు

తొలిరోజు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో క్రీడాకారులు చిరుతల్లా పరుగుతీస్తూ నువ్వా నేనా అన్నట్లుగా తలపడ్డారు. ఏబీసీ ట్రైయాత్లిన్, 60, 600 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో హ్యామర్ త్రో పోటీల్లో సుమారు 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

అండర్-16 బాలుర జావెలిన్ విభాగంలో..

ఎస్. శ్రీకాంత్ (మెదక్) ప్రథమ స్థానం, ఆర్. వంశీ (అసిఫాబాద్) ద్వితీయ స్థానం, పి. సతీష్‌కుమార్ (అదిలాబాద్) తృతీయ స్థానంలో నిలిచారు.

అండర్-16 బాలుర లాంగ్ జంప్ విభాగంలో....

జి. రాజేష్ (రంగారెడ్డి) ప్రథమ స్థానం, కె. ఉదయ్‌కిరణ్ (రంగారెడ్డి) ద్వితీయ స్థానం, కె. ఆనంద్ (కామారెడ్డి) తృతీయస్థానం.

అండర్ -18 బాలికల షాట్‌పుట్ విభాగంలో ..

కె. రాజరాజేశ్వరి (నాగర్ కర్నూల్) ప్రథమ స్థానం, జి. శ్రీరెడ్డి (రంగారెడ్డి) ద్వితీయస్థానం, ఎం.అక్షయ సింధూ (నల్గొండ) తృతీయ స్థానం .

అండర్ -18 బాలికల 1000 మీటర్లు పరుగుపందెం..

ఎ. అఖిల (నల్గొండ) ప్రథమస్థానం, కె. స్వప్న (నాగర్ కర్నూల్) ద్వితీయస్థానం, గౌనిప్రియా (రంగారెడ్డి) తృతీయస్థానం,

అండర్ -18 బాలుర డిస్కర్స్ త్రో ..

జి. సునిత్‌కుమార్ (జనగాం) ప్రథమ స్థానం, పి. గౌతం (కామారెడ్డి) ద్వితీయ స్థానం, జి. వరుణ్‌గౌడ్ (నిర్మల్) ద్వితీయ స్థానం.

అండర్ -18 బాలుర హై జంప్‌లో..

జి. సిద్ధి వినయ్ (భద్రాద్రి కొత్తగూడెం) ప్రథమ, పి. వెంకటేశ్వర్‌రావు (భద్రాద్రి కొత్తగూడెం) ద్వితీయ స్థానం, బి.విష్ణు (మంచిర్యాల) తృతీయ స్థానం .

అండర్ -18 బాలుర 5000 మీటర్ల రేస్ వాక్‌లో ..

ఎండ్ల సాయిచరణ్‌రెడ్డి (నిజామాబాద్)ప్రథమ స్థానం, ఎ. జశ్వంత్ (ఆదిలాబాద్)ద్వితీయస్థానం, చంద్ర సిద్ధార్థ (ఆదిలాబాద్) తృతీయస్థానం.

అండర్ -20 బాలుర 800 మీటర్ల పరుగు పందెంలో..

ఎం. ఈశ్వర్ (కామారెడ్డి) ప్రథమ స్థానం, గోపీచంద్ (ఖమ్మం) ద్వితీయ స్థానం, ఎం. అకిల్ (భద్రాద్రి కొత్తగూడెం) తృతీయ స్థానం.

అండర్ -20 బాలుర షాట్‌పుట్‌లో..

ఎ. సాయికిరణ్ (టీఏప వికారాబాద్) , ప్రథమ స్థానం, వైదిత్‌రెడ్డి (హైదరాబాద్) ద్వితీయ స్థానం, ఎస్‌కే అల్తాప్ (ఖమ్మం) తృతీయ స్థానం.

అండర్ -20 బాలుర డిస్‌కర్స్ త్రోలో..

ఎస్. విదిత్‌రెడ్డి (హైదరాబాద్) ప్రథమ, కె.స్వామి (కరీంనగర్) ద్వితీయ, రాహుల్ (హైదరాబాద్) తృతీయ స్థానంలో నిలిచారు.

కాజీపేట మీదుగా బీదర్-నాగ్‌పూర్ స్పెషల్ రైలు

కాజీపేట, అక్టోబరు 7 : దసరా, దీపావళి పండగల రద్దీ దృష్ట్యా కాజీపేట మీదుగా నాగ్‌పూర్ వైపు స్పెషల్ రైలు నడపడానికి రైల్వే అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. (07023) బీదర్-నాగ్‌పూర్ మధ్య నడిచే ఈ స్పెషల్ రైలు బీదర్‌లో ఈ నెల 11న, 18. 45 నిమిషాలకు బయలు దేరి తరువాత రోజు నాగ్‌పూర్‌కు 12. 00 చేరుకుంటుంది. (07024) నాగ్‌పూర్ - బీదర్ స్పెషల్ నాగ్‌పూర్‌లో ఈ నెల 13న 20. 10నిమిషాలకు బయలు దేరి తరువాతి రోజు 11.00 బీదర్‌కు చేరుకుంటుంది. ఈ రైలు నిజామాబాద్, మర్పెల్లి, వికారాబాద్, లింగంపల్లి, సికింద్రాబాద్, కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, చంద్రాపూర్ రైల్వే స్టేషన్‌లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు.

సినీ గేయ రచయిత కందికొండ విగ్రహావిష్కరణ



కందికొండ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట టౌన్, అక్టోబరు 7 : నర్సంపేట మండలం నాగుర్లపల్లి గ్రామానికి చెందిన సినీ గేయ రచయిత కందికొండ యాదగిరి విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన కందికొండ సాంబయ్య-కొంరమ్మ దంపతులకు 1973, అక్టోబరు 13న యాదగిరి జన్మించారు. తన ఇంటి పేరునే కలం పేరుగా మార్చుకొని 1300 కు పైగా సినీ, ప్రైవేట్ ఆల్బమ్స్, జానపద గేయాలు రచించారు. క్యాన్సర్ వ్యాధితో 2022, మార్చి 12న హైదరాబాద్‌లో కందికొండ మృతి చెందాడు. నాగుర్లపల్లె గ్రామంలోని యాదగిరి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాము, కప్ప.. బతుకు పోరాటం!

ఈ చిత్రాలు చూశారా.. ఓ నీటి పాము ఓ కప్పను మింగేందుకు ప్రయత్నించింది. కానీ తనను తాను కాపాడుకునేందుకు ఆ కప్ప తీవ్రంగా ప్రతిఘటించింది. అదే సమయంలో నోటికాడికొచ్చిన ఆహారాన్ని వదులుకోకూడదన్నట్టుగా ఆ పాము కప్పను నోటితో పట్టుకుంది. ఇలా ఆ పాము, కప్ప మధ్య జరిగిన 'బతుకు పోరాటం'లో చివరకు ఆ కప్ప పాము చెర నుంచి బయటపడి అక్కడి నుంచి జారుకుంది. ఆ పాము కూడా ఉసూరుమంటూ అక్కడి నుంచి వెనుదిరిగింది. వరంగల్ జిల్లా గీసుగొండ కంఠమహేశ్వర స్వామి దేవాలయం సమీపంలో సోమవారం ఈ దృశ్యాలు కనిపించాయి.

ఫొటోలు : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటో గ్రాఫర్, హనుమకొండ





కప్పను నోటకరుచుకున్న పాము, తప్పించుకు పోతున్న కప్ప

ప్రజావాణితో
సమస్యల పరిష్కారం

● ములుగు కలెక్టర్ దివాకర



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 7: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగ్గా ప్రజల నుంచి 26 వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు అందజేసిన వినతలను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.మహేందర్‌జీ, సంపత్‌రావు, డీసీఎస్‌వో షహ షైనూల్ హుస్సేని, డీఎండీసీఎస్‌వో రాంపతి, డీసీవో సర్ధార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఈవో పాణిని, సీపీవో ప్రకాష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళ

కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు

వాజేడు, అక్టోబరు 7: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ ఆత్మహత్యకు యత్నించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏటూరునాగారం మండల కేంద్రంకు చెందిన వివాహితకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొతగూడేనికి చెందిన వ్యక్తితో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. ఈ క్రమంలో కొన్ని రోజులగా దంపతుల మధ్య కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఆమె పుట్టినిల్లు ఏటూరు నాగారం రాగా తల్లిదండ్రులు సైతం సరిగా పట్టించుకోకపోవడంతో మనస్తాపం చెందింది. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఆత్మహత్య చేసుకునేందుకు ఆటోలో బయల్దేరి పూసూరు-ముళ్లకట్ట వంతెన వద్దకు వచ్చింది. ఒంటరిగా వంతెన వద్ద ఆటో దిగడంతో డ్రైవర్‌కు అనుమానం వచ్చింది. వంతెన పైనుంచి దూకేందుకు ప్రయత్నించడంతో ఆమెను ఆటోడ్రైవర్ నిలువరించాడు. అనంతరం వాజేడు ఎస్సైకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఎస్సై వంతెన వద్దకు చేరుకొని ఆ మహిళతో మాట్లాడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఆమెతోపాటు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ పంపారు.

రేషన్ బియ్యం పట్టివేత

టేకుమట్ల, అక్టోబరు 7: అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు మండల కేంద్రంలో సోమవారం పట్టుకున్నారు. ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన చీలపాక ఆంజనేయులు కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటలో ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తన గ్రామానికి తరలిస్తుండగా టేకుమట్ల మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్నారు. 10 క్వింటాళ్ల రేషన్ బియ్యంతోపాటు వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఆంజనేయును, డ్రైవర్ పౌడల రాజులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

మొగుళ్లపల్లి, అక్టోబరు 7: ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్థానిక పోలీసులు సోమవారం పట్టుకున్నారు. స్థానిక ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం..టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట వాగు నుంచి కొందరు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో రంగాపురం గ్రామంలో వాహన తనిఖీలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో అనుమతిలేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని పేర్కొన్నారు. దీంతో టేకుమట్ల మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని గజ్జి రమేష్, డ్రైవర్ ఎమ్డీ.చాంద్‌పాషా, గుమ్మడవెల్లికి చెందిన యజమాని మేడిపల్లి అనిల్‌పై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశామని అన్నారు. ఎవరైనా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక దందా చేస్తే సహించేదిలేదని ఎస్సై హెచ్చరించారు.

ప్రగతిలో అందరూ భాగస్వాములే..

రూ.2 వేల కోట్ల టర్నోవర్ సాధన అభినందనీయం

టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు



కేక్ కట్ చేస్తున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ సిటీ, అక్టోబరు 7 : డీసీసీ బ్యాంకు రూ. 2 వేల కోట్ల టర్నోవర్‌ను సాధించడం అభినందనీయమని, ఈ ప్రగతిలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, సహకార సంఘాలు, ఖాతాదారులు ప్రతి ఒక్కరూ భాగస్వాములే అని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సీఈవో, మేనేజర్ల సమావేశం సోమవారం జరిగింది. రూ. 2 వేల కోట్ల టర్నోవర్ సాధించడాన్ని పురస్కరించుకొని రవీందర్‌రావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. టర్నోవర్ లక్ష్యాన్ని ముందుగానే నిర్దేశించుకొని ఆ మేరకు సాధించినట్లు వెల్లడించారు. లక్ష్య సాధనలో ఎవరి పాత్రను వారు పోషించి బ్యాంకు పేరు ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. బ్యాంకింగ్ సేవల్లో ఎలాంటి జాప్యం ఉండరాదన్నారు. రుణమాఫీలో ఆధార్ కార్డు, ఇతరాత్ర తప్పుల సవరణలను పరిశీలించి అర్హులైన రైతులకు త్వరగా లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హుల జాబితాలను ప్రభుత్వానికి సమర్పించడంలో జాప్యం చేసిన సంఘాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల రుణాలు, రికవరీ, డిపాజిట్లు తదితర అంశాలపై రవీందర్‌రావు అధికారులతో సమీక్ష జరిపి దిశా, నిర్దేశం చేశారు. సమావేశంలో సీఈవో వజీర్ సుల్తాన్, జీఎం ఉషా, డీజీఎం అశోక్, ఏజీఎం మధు, స్రవంతి, కృష్ణమోహన్, రాజు నాయక్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత
బీఆర్ఎస్, బీజేపీలకు లేదు

కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 7: రాష్ట్రంలోని రైతులు, ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్, బీజేపీలకు లేదని కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. ములుగులో పార్టీ మండల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్‌పార్టీలు గత పదేళ్లకాలంలో రైతు రుణమాఫీ చేయలేకపోయాయని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన ఎనిమిదినెలల్లోనే రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపించిందని అన్నారు. రూ.లక్ష రుణమాఫీ కోసం పదేళ్లు మూలిగిన బీఆర్ఎస్‌పార్టీ రైతులకు ఏం చేసిందని ప్రశ్నించారు. నాలుగు నెలలకు ఒకసారి పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.2వేలు ఇచ్చి దానిని బీజేపీ నాయకులు గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. కార్పొరేట్‌రంగాన్ని పెంచి పోషిస్తూ అంబానీ, అదానీ వంటి వారికి దేశాన్ని దోచిపెడుతూ రూ.14లక్షలకోట్ల ప్రభుత్వ బకాయిలను మాఫీ చేసి మరొకసారి అంబానీ, అదానీలకు అండగా నిలిచిందని అన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నకు మొండి చేయి చూపిన వైనం బీజేపీదేనని ఆరోపించారు. ఏకకాలంలో రూ.2లక్షల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆయా పార్టీలు కాంగ్రెస్‌పార్టీపై లేనిపోని విమర్శలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, నాయకులు కంబాల రవి, నూనేటి శ్యామ్, వాకిటి రామకృష్ణారెడ్డి, పల్లె జయపాల్‌రెడ్డి, నల్లెల భరత్, బండి శ్రీనివాస్, చింతనిప్పుల భిక్షపతి, మట్టెవాడ తిరుపతి, బాదం ప్రవీణ్, రాంరెడ్డి, షర్ఫొద్దీన్, శంకర్, చక్రపు రాజు, నాగరాజు, పులుగుజ్జు వెంకన్న, కాడబోయిన రవి, గుండ భిక్షపతి, నెల్లుట్ల రాజన్న, జంజిరాల దేవయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు నడుమ
తిమ్మకుంట భూసర్వే



తిమ్మనకుంట భూసర్వేలో అధికారులు

మహదేవపూర్ రూరల్(కాటారం), అక్టోబరు 7: కాటారం మండల కేంద్రంలోని తిమ్మనకుంట సర్వే నంబరు 49లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), మినీ స్టేడియం కోసం కేటాయించిన స్థలాన్ని సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం సర్వే చేపట్టారు. గతంలో ఇదే భూమిలో ఏటీసీ, మినీస్టేడియం కోసం సర్వే నిర్వహించగా పలువురు అడ్డుకోవడంతో పోలీసు బందోబస్తు నడుమ మళ్లీ సర్వే చేపట్టారు. సర్వే చేస్తున్న క్రమంలో పలువురు ఆత్మహత్య చేసుకుంటామని పురుగు మందు డబ్బాలతో అడ్డుకునేందుకు రాగా పోలీసులు వారికి నచ్చజెప్పి పంపించారు. సర్వే నంబరు 42,83లో పట్టాభూములను సర్వే చేసి అనంతరం తిమ్మనకుంట భూమికి హద్దులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వేలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, కార్యదర్శి సమీర్‌ఖాన్, సర్వేయర్లు వినయ్, సురేష్ పాల్గొన్నారు. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో సీఐ నాగార్జునరావు, ఎస్సైలు అభినవ్, నరేష్ బందోబస్తు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



సుందర్(ఫైల్)

మహాముత్తారం, అక్టోబరు7: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని యామన్‌పల్లి వద్ద సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం మండల కేంద్రానికి చెందిన సింగనవేని సుందర్(23) మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లిలో కూరగాయల షాపులో పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి మహాముత్తారం వెళ్లి తిరిగి యామన్‌పల్లి షాపు వద్దకు వెళ్తుండగా ఆ గ్రామ సమీపంలో మలుపు వద్ద బైక్ అదుపు తప్పి గుంతలో పడింది. దీంతో అతడు అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని కాటారం సీఐ నాగార్జునరెడ్డి, మహాముత్తారం ఎస్సై మహేంద్రకుమార్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సింగరేణి క్వార్టర్స్ కేటాయింపునకు కౌన్సెలింగ్

పారదర్శకంగా లేదని నిరసనకు దిగిన కార్మికులు

కాకతీయఖని, అక్టోబరు 7: భూపాలపల్లి ఏరియాలో సింగరేణి అధికారులు సోమవారం బెటర్‌మెంట్ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌ను ఎంవీటీసీ కార్యాలయం వద్ద నిర్వహించారు. 171 క్వార్టర్లకు మాత్రమే ఈ ప్రక్రియ ప్రారంభించారని, మొత్తం ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను కౌన్సెంగ్‌లో పెట్టాలని కార్మికులు నిరసన తెలిపారు. దీంతో కౌన్సెలింగ్ వాయిదా పడింది. ఈ సందర్భంగా ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు బుచ్చయ్య, రమేష్ మాట్లాడుతూ 300 పైగా క్వార్టర్లు ఖాళీగా ఉన్నప్పటికీ 171 క్వార్టను మాత్రమే కౌన్సెలింగ్‌లో పెట్టడం అన్యాయమన్నారు. ఏ క్వార్టర్ బాగుందో... అదెక్కడుందో తెలుసుకునే సమయం కూడా కార్మికులకు అధికారులు ఇవ్వలేదన్నారు. కార్మికులు కౌన్సెలింగ్‌ను బాయికాట్ చేయడం పూర్తిగా అధికారుల వైఫల్యమేనన్నారు. కౌన్సిలింగ్ కోసం డ్యూటీలు వదులుకొని వచ్చిన ప్రతి కార్మికుడికీ మస్టర్ కట్టివ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్లను ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు ఇచ్చిన అనంతరం వారు ఎవరికిచ్చుకున్నా పర్వాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు మొత్తం ఖాళీలను గుర్తించి కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

దీనిపై సింగరేణి అధికారులు మాట్లాడుతూ మూడు నెలలుగా ఖాళీగా ఉన్న 171 క్వార్టర్లను సెక్యూరిటీ గార్డుల ద్వారా గుర్తించామని తెలిపారు. వాటిని బెటర్‌మెంట్ కౌన్సెలింగ్‌లో పెట్టగా సుమారు 560 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అపోహలకు పోయి కార్మికులు కౌన్సెలింగ్‌ను బాయికాట్ చేశారని తెలిపారు. ఈ 171 క్వార్టర్లు కాకుండా ఇంకా ఏమైనా ఖాళీగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 7 : కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం 82వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 85గేట్లను ఎత్తి, అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద 1.90 మీటర్ల ఎత్తులో ప్రవాహం కొనసాగుతోంది.

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు



రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

వెంకటాపురం(నూగూరు), అక్టోబరు 7: ఆర్టీసీ బస్సు అదుపు తప్పింది. డ్రైవర్‌కు స్టీరింగ్‌లో సమస్య ఏర్పడటంతో రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈ సంఘటన మండల కేంద్రంలోని వేప చెట్టు సెంటర్‌లో సోమవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సుమారు 50 మంది ప్రయాణికులతో వెంకటాపురం నుంచి భద్రాచలం బయల్దేరింది. ఈక్రమంలో వేపచెట్టు సెంటర్ వద్దకు చేరుకోగానే స్టీరింగ్‌లో సమస్య ఏర్పడడంతో అదుపుతప్పి పక్కకు దూసుకెళ్లింది. డ్రైవర్ సైదులు చాకచక్యంతో బస్సును అదుపు చేయడంతో ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. బస్సులో ఉన్న ప్రయాణికులను భద్రాచలం డిపోకు చెందిన మరొక బస్సులో ఎక్కించి పంపించారు.

నీట్ విద్యార్థినికి సన్మానం

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 7: ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన భూపాలపల్లి పట్నంలోని రెడ్డికాలనీకి చెందిన పిడుగు నిహారికను సోమవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిహారిక కష్టపడి చదివి స్టేట్ లెవల్‌లో 432 ర్యాంక్ సాధించి తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకొచ్చిందని అన్నారు.

మోహన్‌రెడ్డి మరణం తీరని లోటు

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి

గోవిందరావుపేట, అక్టోబరు 7: కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమైన బద్దం మోహన్‌రెడ్డి మరణం సీపీఎంకు తీరనిలోటని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మోహన్‌రెడ్డి సంతాపసభ గొంది రాజేష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసందర్భంగా మోహన్‌రెడ్డి చిత్రపటానికి కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మోహన్‌రెడ్డి తన జీవితకాలం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై పనిచేశారని, పార్టీలో క్రియాశీలపాత్ర పోషించారని అన్నారు. రైతాంగ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు బీరెడ్డి సాంబశివ, పొదిళ్ల చిట్టిబాబు, తీగల ఆదిరెడ్డి, సోమ మల్లారెడ్డి, కృష్ణారావు, తీగల ఆదిరెడ్డి, బద్దం లింగారెడ్డి, వల్లపు రాజు, పురుషోత్తంరెడ్డి, మురళి, పోశాలు, ధర్మారెడ్డి, సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వెంకటాపురం(నూగూరు), అక్టోబరు 7: వెంకటాపురానికి చెందిన నూకరాజు, పాలెం గ్రామానికి చెందిన సుంకర చంటి, ఇప్పలగూడెం గ్రామానికి చెందిన మంజుల, మొర్రవానిగూడెంకు చెందిన రాజ్ సీతారాంకు సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లారిశెట్టి మురళి, బాలసాని వేణు, కొండపర్తి సీతాదేవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రత పథకంపై అవగాహన

గోవిందరావుపేట, అక్టోబరు 7: మండలంలోని సోమలగడ్డ గ్రామంలో సామాజిక భద్రత పథకంపై సోమవారం గ్రామస్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ స్వప్న పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క రూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బీమా సౌకర్యాన్ని వినియోగిం చుకోవాలని కోరారు. ఈ సదస్సులో మాజీ సర్పంచ్ ఏలేంద్ర, పంచాయతీ సెక్రటరీ శ్రవణ్‌కుమార్, వీవో అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి అరుణ, కోశాధికారి సరిత, వీవోఏ సుమలత, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా ఫీల్డ్ కోఆర్డినేటర్ చందు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలు

యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య



విద్యార్థినికి ఆర్థికసాయం అందిస్తున్న సూర్య

మంగపేట, అక్టోబరు 7: చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. మండలంలోని వాడగూడెంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చింత ముత్తమ్మ కుమార్తె రేష్మ శరణ్యకు ఎంబీబీఎస్ సీటు వచ్చింది. ఉన్నత చదువులకు స్థోమత లేకపోవడంతో సూర్య ఆమెకు రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం రాత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థి మారం సుమన్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మురుకుంట్ల నరేందర్, కాంగ్రెస్ నాయకులు కొత్త రాంబాబు, కాకర్ల శ్రీను, కేతిని శ్రీను, సిరికొండ గంగప్రసాద్, పోలేబోయిన రవరాజు, కాకర్ల రామలక్ష్మి, వాసం భవాని తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాజశేఖర్



ఏటూరునాగారం, అక్టోబరు 7: ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాజశేఖర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సందీప్, ప్రధాన కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్‌తోపాటు పది మంది సభ్యులను ఎన్నుకున్నారు. పార్టీ సమావేశంలో మండలం కేంద్రంలో జిల్లా ఇన్‌చార్జి తరుణ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సుమన్ హాజరయ్యారు. ఆయన సమక్షంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పీఏసీఎస్ నిర్వాహకులపై కలెక్టర్‌కు రైతు ఫిర్యాదు

మహదేవపూర్ రూరల్(కాటారం), అక్టోబరు 7 : కాటారం మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో కాంప్లెక్స్ ఎరువుల ధరలు ప్రైవేటు షాపుల్లో విక్రయించే వాటికంటే ఎక్కువ ఉన్నాయని రామిల్ల రాజబాపు అనే రైతు కలెక్టర్ రాహుల్ శర్మకు ఫిర్యాదు చేశాడు. భూపాలపల్లి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశాడు. రైతులకు మేలుచేసేందుకు ఏర్పాటు చేసిన పీఏసీఎస్‌లో అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తూ అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నాడు. నిర్వాహకులపై చర్యలు తీసకోవాలని కోరాడు.

బతుకమ్మ చీరల పంపిణీ

తాడ్వాయి, అక్టోబరు 7: మండలంలోని గ్రామపంచాయతీల వారీగా మహిళలకు బతుకమ్మ చీరలను పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో 571మహిళా సంఘాలకు 85శాతం చీరలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అయితే పూర్తిస్థాయిలో రాకపోవడంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని మధ్యలోనే జిల్లాస్థాయి ఉన్నతాధికారుల ఆదేశంతో నిలిపివేశారు. గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉదయమే మహిళా సంఘాలకు సమాచారం అందించి గ్రూపులోని సభ్యులకు మాత్రమే వచ్చినట్లు తెలియజేయడంతో 18ఏళ్లు నిండిన యువతులకు రాకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ చీరల పంపిణీ కార్యక్రమం ఉదయమే మొదలు పెట్టి వచ్చిన మహిళలందరికీ పంపిణీ చేశారు. మధ్యలో ఆపమని ఆదేశాలు రావడంతో కొందరు మహిళలు వెనుతిరిగిపోయారు. దీంతో అధికారులు వారికి ఏం సమాధానం చెప్పాలో తోచకపోవడంతో ఒకింత అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనులకు మెరుగైన సేవలు అందించాలి

ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

ఏటూరునాగారం రూరల్, అక్టోబరు6: గిరిజన దర్బార్‌లో గిరిజనులు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను సెక్టోరియల్ అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా అన్నారు. మండలకేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించారు. గిరిజనుల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. గిరిజన దర్బార్‌లో మొత్తం 12 మంది తమ సమస్యలపై పీవోకు వినతులు సమర్పించారు. ఉన్నత చదువుల నిమిత్తం లాప్‌ట్యాప్ కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అందించాలని మంగపేట మండలం వాడగూడేనికి చెందిన చింత రేష్మా వినతి పత్రం అందించింది. కొన్నేళ్లుగా పోడుభూమి సాగులో ఉందని దానికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టా ఇప్పించాలని తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన భూక్య పూర్ణచందర్ పీవోను వేడుకున్నారు. తాడ్వాయి మండలం బయ్యక్కపేటలోని సమ్మక్క-సారలమ్మ దేవాలయాల్లో చేపట్టిన మరమ్మతు పనులకు సంబంధించిన బిల్లును చెల్లించాలని ఆలయ పూజారులు చంద రఘుపతి పీవోను కోరారు. గూడూరు మండల కేంద్రంలోని కోడి చెరువు శిఖం భూములు, ప్రభుత్వం భూములను కొందరు వ్యక్తులను ఆక్రమించుకున్నారని, వాటిపై విచారణ జరిపి భూములను పరిరక్షించాలని గూడూరు మండలకేంద్రానికి చెందిన బానోతు చందు వినతి పత్రం అందించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీగా ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగపేట మండలం కోమటిపల్లికి చెందిన పాయం సౌమ్య పీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీడీ పోచం, ఎస్‌వో రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజన దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

వేతనాలు చెల్లించాలని ధర్నా



ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్‌ఎంలు

ఏటూరునాగారం రూరల్, అక్టోబరు7: ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహల్లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్‌ఎంలు నిరసనకు దిగారు. పెండింగ్‌లో ఉన్న తమ జీతాలు చెల్లించాలంటూ ఐటీడీఏ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఐటీడీఏ ప్రాంగణంలో కొమురంభీం విగ్రహం వద్ద బైఠాయించి నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా ఏఎన్ఎంలకు జీతాలు రాక అవస్థలు పడుతున్నారని, వారితో వెట్టి చాకిరీ చేయిస్తూ జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా పాఠశాలల్లో ఏఎన్‌ఎంలకు కనీస సదుపాయాలు కూడా లేవని, వారికి మెడికల్ రూమ్, మెడికల్ కిట్స్, యూనిఫాం, గుర్తింపు కార్డులు లేవని, అరకొర సౌకర్యాల మధ్య అవస్థలు పడుతూ గిరిజన విద్యార్థులకు వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. దసరా పండుగ సమీపిస్తున్నా వారికి జీతాలు పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడంతో వారు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ఏఎన్‌ఎంల ధర్నా చేస్తున్నరన్న విషయం తెలుసుకున్న ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం వారి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిరసనకారులు ఐటీడీఏ పీవో చిత్రామిశ్రాను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

విషజ్వరంతో ఇద్దరి మృతి

(5వ పేజీ తరువాయి)

ఓ ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించారు. రెండు రోజులు జ్వరం తగ్గినట్టే తగ్గి మళ్లీ వచ్చింది. దీంతో ఆర్ఎంపీ ఆదివారం రెండు సెలైన్ బాటిళ్లు ఎక్కించడంతోపాటు రెండు ఇంజక్షన్లు వేశాడు. ఈక్రమంలోనే వాంతులు చేసుకొని అక్కడే మలమూత్ర విసర్జన జరిగి రత్నకుమారి అస్వస్థతకు గురైంది.

ఆమె ఆరోగ్య పరిస్థితి చెయ్యి దాటిందని, పెద్ద ఆస్పత్రికి తీసుకెళ్లాలని ఆర్ఎంపీ సూచించడంతో ములుగు ఏరియా హాస్పిటల్‌కు తరలించామని భాస్కర్ తెలిపాడు. అక్కడి వైద్యులు రత్నకుమారిని పరీక్షించి వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి రిఫర్ చేశారని, దీంతో అక్కడికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే ఆమె మృతి చెందిం దని చెప్పాడు. ఆర్ఎంపీ నిర్లక్ష్యం కారణంగానే రత్నకుమారి మృతి చెందిందంటూ డీఎంహెచ్‌వో అప్పయ్యకు తాము ఫిర్యా దు చేశామని తెలిపాడు. మృతురాలు నార్లాపూర్ గ్రామంలోని పోస్టల్ ఏబీపీఎంగా పనిచేస్తోంది. ఆమెకు కుమారుడు, కూతురు ఉన్నారు.